క్లుప్తంగా

సుబ్రమణ్యస్వామి సేవలో జిల్లా అదనపు సెషన్స్ జడ్జి



జడ్జి దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ చైర్మన్

చిట్టమూరు: మల్లాం గ్రామంలోని వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామిని జిల్లా అదనపు సెషన్స్ జడ్జి జి.కబద్ధి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. జడ్జిని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సి.సాయికుమార్‌రెడ్డి సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

క్విజ్‌లో గూడూరు జెడ్పీ బాలికల ప్రతిభ



క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఎంఆర్‌సీ సిబ్బంది

గూడూరురూరల్: అంతర్జాతీయ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా గూడూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో గూడూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారని ఎంఈఓ సనత్ కుమార్ తెలిపారు. పోటీల్లో గూడూరు జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు కె.లహరి, టీమ్ ప్రథమ స్థానంలో నిలవగా చెన్నూరు జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థిని కె.సుహర్షిత టీమ్ ద్వితీయ స్థానం, పట్టణంలోని సీఎస్‌ఎం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.ఫణీంద్ర టీమ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. ఎంఆర్‌సీ సిబ్బంది మురళి, సీఆర్‌పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిడిగల్లు విద్యార్థుల ప్రతిభ



శిరీష



హరీష్

దక్కిలి (బాలాయపల్లి): స్కూల్‌గేమ్స్ రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు నిడిగల్లు హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల పీఈటీ మణెమ్మ ఆదివారం తెలిపారు. నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో మారేళ్ల శిరీష (తొమ్మిదవ తరగతి), బాలుర విభాగంలో కూని హరిష్ (8వ తరగతి) విద్యార్థులు ఇద్దరూ ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు చెప్పారు. ఎంఈఓ–2 బీరం ప్రదీప్‌కుమార్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు విద్యార్థులను, పీఈటీ మణెమ్మలను అభినందించారు.

కండలేరులో 11.762 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం 11.762 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 50 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిజ్‌కు 15 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

మైలాంగంలో వైద్యశిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

దొరవారిసత్రం: మైలాంగం గ్రామంలో వైద్య సిబ్బంది ఆదివారం వైద్యశిబిరం నిర్వహించి రోగులకు వైద్య సేవలందించారు. గ్రామంలో పలువురు జ్వరాలు సోకి ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలియడంతో నెలబల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది మైలాంగం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి జ్వర పీడిత రోగుల నుంచి రక్త నమూనాలు సేకరించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్‌ప్రొవైడర్ తస్లీమా, సిబ్బంది విజయ్‌కుమార్, ఏఎన్‌ఎం రమణమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు పూలంగిసేవ



పూలంగి సేవలో ముత్యాలమ్మ

చిల్లకూరు: తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి పూలంగిసేవ నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం అమ్మవారికి అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి పొంగళ్లు పెట్టారు. అనంతరం పూలంగి సేవను నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

వాడవాడలా స్వచ్ఛతా హి సేవ



గూడూరు: టవర్‌క్లాక్ సెంటర్ వద్ద శ్రమదానం చేస్తున్న పొనకా దేవసేనమ్మ, ఆర్డీఓ కిరణ్‌కుమార్



ర్యాలీలో పొనకా దేవసేనమ్మ, రైల్వే అధికారులు



వెంకటగిరిలో..



రాపూరులో ర్యాలీ



చెమిర్తిలో..

గూడూరురూరల్: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే గాంధీజీ కలలు కన్న స్వచ్ఛభారత్ సాకారం అవుతుందని, ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీఓ కిరణ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద గంటపాటు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసరాల పరిశుభ్రతపై అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆ ప్రాంతంలో కలియతిరిగి పరిసరాలను చీపురు పట్టి శుభ్రంగా చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సి.రోహిణి, స్నేహలతారెడ్డి, విష్ణువందన, నేతలు కోదండరామయ్య, గోపాల్ యాదవ్, జమ్మళ్ల వాసు, హాషిమ్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో...

గూడూరు రైల్వేస్టేషన్‌లో రైల్వే శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు, రైల్వేసిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏడీఈఈ సురేష్, డీఎంఓ డాక్టర్ ఎస్‌ఎస్.కుమార్, స్టేషన్ మేనేజర్ పి.వెంకటేశ్వరరావు, చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఆర్‌పీఎఫ్ సీఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గూడూరులోని షిర్డీ సాయిబాబా మందిరంలో చెత్తను శుభ్రపరిచారు. అనంతరం మొక్కలు నాటారు. ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి, సభ్యులు విష్ణువందన, స్నేహలతారెడ్డి, శశికళ, లక్ష్మి పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని ఘోషాస్పత్రిలో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంటరామయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, కౌన్సిలర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రాపూరులో ...

రాపూరు: మండలంలో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని చెత్తను శుభ్రం చేసి ర్యాలీ నిర్వహించారు. రాపూరు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పరిసరాలను శుభ్రం చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: వరగలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం మధుర్వతి, సర్పంచ్ బండి మాధవి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలాయపల్లిలో..

డక్కిలి (బాలాయపల్లి): బాలాయపల్లిలో సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కాలుష్య రహిత సమాజం కావాలని నినదించారు. ఏక్ తారీక్..ఏక్ గంట.. ఏక్ సాత్ పేరుతో శ్రమదాన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, పీహెచ్‌సీ కేంద్రం ప్రాంతాల్లో శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈఓపీఆర్డీ శ్రీనివాసులు మాట్లాడుతూ 51 గ్రామాల్లో 103 చోట్ల స్వచ్ఛతా హి సేవా నిర్వహించినట్లు చెప్పారు.

డీవీ సత్రంలో..

దొరవారిసత్రం: దొరవారిసత్రం, తొగరాముడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు ఆస్పత్రిలోని గదుల్లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. ఆవరణలో మొక్కలు నాటారు.

చెమిర్తిలో శ్రమదానం

గూడూరురూరల్: చెమిర్తి గ్రామంలో ఆదివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణకుమార్, వలంటీర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు. అదేవిధంగా విందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు ప్రవీణ్‌గురు పాల్గొన్నారు.



వరగలిలో ర్యాలీ



బాలాయపల్లిలో..

పోలేరమ్మ జాతర ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న నేతలు

వెంకటగిరిరూరల్: వెంకటగిరి పోలేరమ్మ జాతర పురస్కరించుకుని ఎన్‌వీఆర్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సొసైటీ అధినేత, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, వ్యాపార వేత్త నక్కా దుర్గాప్రసాద్‌ల ఆధ్వర్యంలో జాతర ఆహ్వానపత్రికలను ఆదివారం పోలేరమ్మ ఆలయం వద్ద ఆవిష్కరించారు. సభ్యులు శివకోటి, డాక్టర్ మధుసూదన్, చెంచయ్య, కౌన్సిలర్ గోపాలకృష్ణ, వెంకటరత్నంరాజు, శ్రీనివాస్, రామయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

రాష్ట్ర పండుగ హోదాలో 4, 5 తేదీల్లో వెంకటగిరిలో అత్యంత వైభవంగా జరగనున్న పోలేరమ్మ జాతర జరిగే కుమ్మరివీధి, జీనుగుల వారి వీధి, పోలేరమ్మ ఆలయం, రాజావీధి ప్రదేశాలను గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి జాతరకు 1,500 మంది పోలీసు సిబ్బందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీ బాబు, పులిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



నేతలతో చర్చిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణ

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



తిలకిస్తున్న ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- తిలకించిన ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి

సైదాపురం/వెంకటగిరి రూరల్: పోలేరమ్మ జాతరలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఘటోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఆదివారం రాత్రి ఏర్పాటు చేశారు. పాత బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్‌కు అపూర్వస్పందన లభించింది. పాప్ సింగర్ కల్పన, శ్రీకృష్ణ, సరిగమప సింగర్స్ సుస్మిత, రేణుకుమార్‌లతో పాటు జబర్దస్త్ కామెడీ యాక్టర్స్ ఆటో రామ్ ప్రసాద్, శాంతకుమార్, దొరబాబు, యాంకర్ అమూల్య విచ్చేశారు. భక్తి, జానపద పాటలతో మంత్రముగ్ధులను చేశారు. ఎంపీ ఎం.గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వీక్షించారు. అనంతరం ఎంపీ అమ్మవారిని దర్శించుకున్నారు.



నిర్వహిస్తున్న పాట కచేరీ

ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ

సైదాపురం: మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వలంటీర్లు ప్రారంభించారు. కొత్తగా మంజూరైన పింఛన్‌దారుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఇంటి తలుపుతట్టి వలంటీర్లు పింఛన్లను పంపిణీ చేశారు.



పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

ఆరోగ్య సురక్ష.. ప్రజలకు రక్ష



సైదాపురం: ఇంటింటా సర్వేచేస్తున్న సిబ్బంది



మిట్టాత్మకూరులో వైద్యపరీక్షలు



పునబాకలో వైద్యసేవలు

గూడూరురూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని మిట్టాత్మకూరు గ్రామంలో ఏఎన్‌ఎం లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పగడాలపల్లిలో ఎంఎల్‌హెచ్‌పీ భావన, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి వైద్యపరీక్షలు నిర్వహించారు. వెంకటేశుపల్లిలో ఏఎన్‌ఎం విజయులు, వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు వైద్యపరీక్షలు చేశారు.

4నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం పరిధిలోని 11 గ్రామ సచివాలయాల వద్ద ఈనెల 4 నుంచి 27తేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. 4న పూలతోట, 6న మీజూరు, 10 నెలబల్లి, 11న కొత్తపల్లి, 13న ఉచ్చూరు, 17న తనియాలి, 18న తల్లంపాడు, 20న పోలిరెడ్డిపాళెం, 25న కల్లూరు, 26న వేణుంబాకం, 27న ఏకొల్లు గ్రామ సచివాలయాల్లో ఆరోగ్య సురక్ష సదస్సులు నిర్వహించి రోగులకు అన్ని రకాల వైద్యసేవలు అందిస్తారని పేర్కొన్నారు.

జోరుగా జగనన్న ఆరోగ్య సురక్ష

సైదాపురం: కృష్ణారెడ్డిపల్లి, చాగణం రాజుపాళెం, చీకవోలు, గంగదేవిపల్లి, అనంతమడుగు, కొమ్మిపాడులో గ్రామాల్లో ముమ్మరంగా ఆదివారం వైద్యసిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను నిర్వహించారు. వైద్యులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ శ్రావణి పాల్గొన్నారు.

ఇంటింటికి ఆరోగ్య సురక్ష

పెళ్లకూరు: పునబాక గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్ర, ఎంపీటీసీ కుమారస్వామి, సచివాలయ కన్వీనర్ కృష్ణయ్య, నేతలు లింగమనాయుడు, ఎంఎల్‌హెచ్‌ఓ సుప్రజ, ఏఎన్‌ఎం మహాలక్ష్మి పాల్గొన్నారు.

వయో వృద్ధులను గౌరవించుకోవాలి



సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్



రాపూరు: వృద్ధులను సన్మానించిన తహసీల్దార్



చిల్లకూరులో..



వృద్ధులను సన్మానిస్తున్న తహసీల్దార్ పద్మావతి

గూడూరురూరల్: వయో వృద్ధులను తమ బిడ్డలు అండగా ఉండి గౌరవించుకోవాలని గూడూరు ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా డివిజన్లోని సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. ఆర్డీఓ మాట్లాడుతూ భారతీయ హిందూ సనాతన ధర్మం ప్రకారం పెద్దలను, వృద్ధులను గౌరవించుకోవాలన్నారు. వృద్ధుల అనుభవాలు భవిష్యత్ తరాలకు నిఘంటువు లాంటివని పేర్కొన్నారు. గూడూరు తహసీల్దార్ లీలారాణి, ఆర్ఐ చక్రి, ఏఎస్ఓ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం

రాపూరు: అత్యధికమార్లు ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం తహసీల్దార్ ప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వయోవృద్ధులకు అండగా ఉండాలి

చిల్లకూరు: వయస్సు పైబడిన వారికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని తహసీల్దార్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక గ్రామ సచివాలయంలో ఆదివారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐదుగురు వయోవృద్ధులను ఘనంగా సత్కరించారు. డీటీ మస్తానయ్య, వీఆర్ఓ రమణయ్య, పార్టీల నేతలు పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం

కోట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధులను తహసీల్దార్ పద్మావతి సన్మానించారు. అదేవిధంగా కోట మండలం రాఘవాపురంలో ఉన్న శతాధికవృద్ధురాలు చిట్టేడు గురవమ్మను ఆమె ఇంటి వద్ద తహసీల్దార్ సన్మానించారు. డీటీ మల్లిఖార్జున్ పాల్గొన్నారు.